# ఆటా నవల, కథల పోటీ

## రచనలకు ఆహ్వానం

'ఆంధ్రజ్యోతి' సౌజన్యంతో అమెరికా తెలుగు సంఘం (ATA) తొమ్మిదవ ద్వైవార్షిక సభల సావనీరులో ప్రచురణకై నవలిక, నాటకం, వ్యాసం, కథ, కవితలకు ఆహ్వానం.

### బహుమతులు

| | |
|---|---|
| ఒక నవలిక | రూ. 30,000/- |
| ఒక నాటకం | రూ. 30,000/- |
| ఐదు కథలు: మొదటిశ్రేణి | రూ. 10,000 |
| రెండవ శ్రేణి | రూ. 7,000/- |
| మూడవశ్రేణి | రూ. 6,000/- |
| మిగిలిన రెండు | రూ. 3,500 చొప్పున. |
| ఏడు వ్యాసాలు: ఒక్కొక్కటి | రూ. 15,000 చొప్పున |
| ఐదు కవితలు: ఒక్కొక్కటి | రూ. 4,000 చొప్పున. |

## ముగింపు తేది: మార్చి 31, 2006

### నిడివి

**నవలిక:** వ్రాత ప్రతిలో 100 8 1/2x11 సైజు (కంప్యూటర్ లెటర్ సైజు) పేజీలకు మించరాదు. (అచ్చులో 30-35 పేజీలు)

**వ్యాసాలు:** వ్రాతప్రతిలో 20-30 8 1/2x11 సైజు పేజీలు (అచ్చులో 8-12 పేజీలు) ఉండాలి.

**నాటకం:** 75 నిమిషాల ప్రదర్శన కాలం, 8 పాత్రలకు పరిమితమై రాయాలి.

**కథ:** వ్రాతప్రతిలో 15-20 (అచ్చులో 5-7 పేజీలు) 8 1/2x11 సైజు పేజీలు దాటరాదు.

**కవిత:** వ్రాతప్రతిలో 1 నుంచి 4, 8 1/2x11 సైజు పేజీల మధ్య ఉండొచ్చు.

### వ్యాసాలకు ఇతి వృత్తాలు

**ప్రతి ఇతివృత్తం మీదా వ్యాసాలు ఆహ్వానిస్తున్నాము.**

1. సమకాలీన తెలుగు గ్రామాలు - ఒక అవలోకనం (ఆర్థిక జీవనం (వృత్తి వ్యాపారాలు), భౌతిక సామాజిక వనరులు, పర్యావరణం, కుటుంబ జీవనం, సాంఘిక జీవనం, ప్రభుత్వం, కళలు, పోకడలు (trends) మీద రాయొచ్చు. ఒక జిల్లాలోని గ్రామాలను గాని, మండలంలోని గ్రామాలను గాని, నమూనాగా నిలబడగలిగిన ఒక గ్రామాన్ని గాని ఎంచుకుని రాష్ట్రంలోని గ్రామాలకు స్థూలంగా వర్తించే అంశాల గూర్చి వ్రాయవచ్చును.
2. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాలు, పరిశోధన సంస్థలు సాగిస్తున్న చెప్పుకోదగిన పరిశోధన కార్యక్రమాలు - వాటి ప్రయోజనాలు.
3. ఆంధ్రప్రదేశ్ సంగీత, రంగస్థల కళారంగం - ఒక పర్యావలోకనం (మధ్య తరగతి కళలు, జానపద కళలు, గ్రామాలలో సినిమాలు కాక ఇతర కళలు, సాంప్రదాయ కళలు, నూతన ప్రయోగాలు వగైరాల గురించి వ్యాసం)
4. తెలుగు సినిమా - ఒక పర్యావలోకనం (తెలుగు సినిమా జనజీవనాన్ని ప్రతిబింబిస్తున్న, ప్రభావితం చేస్తున్న తీరుతెన్నులు, ఆరోగ్య అనారోగ్య ధోరణులనుకూలంకషంగా పరిశీలించే వ్యాసం)
5. తెలుగుకథ - ప్రస్తుత పరిస్థితి (పది పదిహేను సంవత్సరాల పరిశీలన చాలు.)
6. తెలుగు నవల - ప్రస్తుత పరిస్థితి (పది, పదిహేను సంవత్సరాల పరిశీలన చాలు)
7. తెలుగు కవిత - ప్రస్తుత పరిస్థితి (పది, పదిహేను సంవత్సరాల పరిశీలన చాలు)

### ఇతర నిబంధనలు

భాష వ్యావహారికమై, తెలుగుతనం ఉట్టిపడుతున్నదై ఉండాలి. వ్యాస రచనకు ఎన్నుకున్న భాష సులభంగా అర్థమయ్యేదిగా ఉండాలి. వ్యాస రచనలో లోతైన ఆలోచన, అవగాహన, పరిశోధన, అధ్యయనం ఉన్న రచనలు మాత్రమే పంపించమని మనవి. విమర్శ ఎంత ఘాటుగా, నిక్కచ్చిగా ఉన్నప్పటికీ, సృజనాత్మకత కలిగి, వ్యక్తి దూషణ లేనిదై ఉండాలి. (వ్యాసాలు మాత్రం తెలుగులో, ఇంగ్లీషులో కూడా వ్రాయవచ్చు.) సాహిత్య ప్రక్రియల ఇతివృత్తంలో వర్తమాన, సమీపగత తెలుగు జీవనగతి, మానవస్థితి (human condition) కేంద్రంగా ఉండాలి. పరిణతి, పరిశోధన, సమగ్రత, విజ్ఞానం, కళాత్మకత గల రచనల కోసం ఈ పోటీ నడిపిస్తున్నాం. తర్జుమాలు, అనుకరణలు నిషేధం. బహుమతుల విషయంలో 'ఆటా వారిదే తుది నిర్ణయం. ఉత్తర ప్రత్యుత్తరాలకూ, వివాదాలకూ తావులేదు. ఎట్టి పరిస్థితులలోనూ వ్రాతప్రతులు తిరిగి పంపబడవు. ప్రచురణ హక్కులు ఆటావి. తగిన ప్రమాణం కలిగిన రచనలు రాని పక్షాన బహుమతి మొత్తాలు తగ్గించే హక్కు ఆటా కలిగి ఉంటుంది. అదేవిధంగా ఏ ప్రక్రియలోనైనా తగిన రచన రాని పక్షంలో ఆ ప్రక్రియలో బహుమతి పూర్తిగా రద్దు చేయవచ్చు. అన్ని నిబంధనలకు కట్టుబడతామనే హామీ పత్రం కూడా జతపరచాలి. వ్రాత ప్రతులపై రచయితల పేరు వ్రాయకూడదు.

---

**రచనలు చేరవలసిన చిరునామా**

ఆటా పోటీలకు, ఆంధ్రజ్యోతి, ఆదివారం అనుబంధం, రోడ్డు నెం. 8,
బంజారాహిల్స్, హైదరాబాద్ - 500 034.